# కోటక్ కార్పోరేట్ మరియు ట్రావెల్ ఏజెంట్ క్రెడిట్ కార్డు– అత్యంత ముఖ్యమైన నిబంధనలు (ఎంఐటిసి)

- క్రెడిట్ మరియు నగదు ఉపసంహరణ పరిమితులు
- ఫీజు మరియు చార్జీలు
- బ్రిల్లింగ్ వివాదాల పరిష్కారం
- డిఫాల్ట్
- క్రార్డు పోగొట్టుకొనుట/దొంగిలించబడుట
- బిల్లు చెల్లింపుకు మీ గైడ్
- కస్టమర్ కాంటాక్ట్ సెంటర్
- ఫిర్యాదుల పరిష్కారం/ఫిర్యాదులు/ఉన్నత స్థాయికి తీసుకెళ్ళుట
- రద్దుచేయుట/పునరుద్ధరించుట
- వెల్లడించుట

ఎంఐటిసి ఎప్పటికప్పుడు బ్యాంకుచే సవరణలకు లోబడి ఉంటాయి. ఎంఐటిసి యొక్క తాజా వెర్షన్ మరియు బ్యాంకుతో కార్డుదారు చేసుకున్న ఒప్పందం కాపీ పొందడానికి, దయచేసి www.kotak.com చూడండి.

## క్రెడిట్ మరియు నగదు ఉపసంహరణ పరిమితులు

క్రెడిట్ పరిమితి అంటే మీ క్రెడిట్ కార్డుపై ఖర్చుపెట్టేందుకు మీకు అధీకృతం ఇవ్వబడిన గరిష్ట పరిమితి అని అర్థం. క్రెడిట్ మరియు నగదు ఉపసంహరణ పరిమితిని మీకు కార్డు డెలివరి చేసే సమయంలో తెలియజేయడం జరుగుతుంది మరియు నెలవారీ స్టేట్‌మెంట్స్‌లో కూడా చూపించబడుతుంది. నగదు పరిమితి మీ క్రెడిట్ పరిమితి యొక్క సబ్‌సెట్. బ్యాంక్ మీ కార్డు అకౌంట్‌ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంది మరియు ముందుగా మీకు నోటీసు ఇవ్వకుండానే అంతర్గత ప్రామాణికతపై ఆధారపడి మీ క్రెడిట్ మరియు నగదు పరిమితిని తగ్గించవచ్చు.

## సర్వీస్/సదుపాయం మినహాయింపులు

బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్/ఇఎంఐ ఆన్ కాల్/మర్చంట్ ఇఎంఐ/యాడ్–ఆన్ కార్డు/పర్సనల్ లోన్ సదుపాయం కార్పోరేట్ క్రెడిట్ కార్డు మరియు కొనుగోలు క్రెడిట్ కార్డుపై లభించవని దయచేసి గమనించండి.


## బిల్లు చెల్లింపుకు మీ గైడ్

### మీ స్టేట్‌మెంట్

నెలలో చేసిన చెల్లింపులు మరియు లావాదేవీలను చూపిస్తూ బ్యాంకు మీకు నెలవారీ స్టేట్‌మెంట్ పంపుతుంది. అవుట్‌స్టాండింగ్ బకాయి ₹100 కంటే తక్కువగా ఉన్న చోట స్టేట్‌మెంట్ పంపబడదు/జెనరేట్ చేయబడదు మరియు కార్డు అకౌంట్‌పై లావాదేవీ చేయబడదు. బ్యాంకుకు మీరు ఇచ్చిన ఈ–మెయిల్ చిరునామా ప్రకారం బ్యాంకు మీ ఈ–స్టేట్‌మెంట్‌ని ఈ–మెయిల్‌లో పంపుతుంది. మీ కార్పోరేట్‌కి బ్యాంక్ కన్సాలిడేటెడ్ స్టేట్‌మెంట్ కూడా పంపుతుంది, కార్పోరేట్ ఉద్యోగులకు జారీచేసిన ప్రతి కార్డు అకౌంట్‌లోని మొత్తం అవుట్‌స్టాండింగ్‌ని ఇది చూపిస్తుంది. స్టేట్‌మెంట్ అందకపోవడం కార్డుహోల్డర్ ఒప్పందం కింద మీ బాధ్యతలను మరియు ఉత్తరదాయిత్వాలను ప్రభావితం చేయదు మరియు చెల్లింపు గడువు తేదీ లోపు బకాయివున్న కనీస మొత్తాన్ని సెటిల్ చేయవలసిన బాధ్యత మీది.

### చెల్లింపులు

1) **స్థాయీ సూచనల ద్వారా చెల్లించండి (ఆటో డెబిట్)**
   కార్డు యజమానికి బ్యాంకులో సేవింగ్స్/కరెంట్ అకౌంట్ ఉంటే, చెల్లింపు గడువు తేదీన ప్రతి నెల ఇలాంటి అకౌంట్ నుంచి చెల్లింపును డెబిట్ చేయవలసిందిగా రాతపూర్వకంగా స్థాయీ సూచనలు ఇవ్వడం ద్వారా సేవింగ్/కరెంట్ అకౌంట్ ద్వారా అతను నేరుగా చెల్లించవచ్చు.
2) **మరొక బ్యాంక్ దేనిలోనైనా ఉన్న మీ సేవింగ్స్ అకౌంట్ నుంచి ఆన్‌లైన్ చెల్లింపుల కోసం:** నెట్ బ్యాంకింగ్ ద్వారా ఎలక్ట్రానిక్‌గా మీ ఇతర బ్యాంక్ అకౌంట్‌ల నుంచి కూడా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించవచ్చు, ఒకవేళ మీ బ్యాంక్ ఎన్ఇఎఫ్‌టి (నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్) సదుపాయాన్ని ఎనేబుల్ చేస్తే.
3) బ్రాంచిల్లో నగదులో చెల్లించండి: బ్యాంకింగ్ వేళల్లో నిర్దిష్ట లొకేషన్‌లలో నగదు జమచేయడం ద్వారా బిల్లును కార్డుదారు చెల్లించవచ్చు.
4) **చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించండి:** ‘‘కోటక్ మహీంద్రా బ్యాంక్ క్రెడిట్ కార్డు XXXX XXXX XXXX XXXX’’ పేరుతో చెక్కు లేదా డ్రాఫ్ట్ తీయండి మరియు బాక్సుల్లో వేయండి. డ్రాప్ బాక్సుల జాబితా చూసేందుకు, www.kotak.com చూడండి.




సవివరమైన సమాచారం పొందేందుకు మరియు క్రెడిట్ కార్డు చెల్లింపు, ఇంటర్ బ్యాంక్ మొబైల్ పేమెంట్ సర్వీసులు లాంటి ఇతర చెల్లింపు పద్ధతులకు, www.kotak.com చూడండి.

## ఫీజు మరియు చార్జీలు:

ఫీజు మరియు చార్జీలు అన్నీ బ్యాంక్ ఎప్పటికప్పుడు సమీక్షకు లోబడి మారుతుంటాయి. విధించబడే ఫీజు మరియు చార్జీలకు ఏవైనా మార్పులు చేసే ముందు బ్యాంకు 30 రోజుల ముందుగా నోటీసు ఇస్తుంది. తాను సముచితమైన భావించిన ఏవైనా కొత్త ఫీజు లేదా చార్జీలను ముందుగా తెలియజేసి విధించేందుకు కూడా బ్యాంకుకు హక్కు ఉంది.

## ఎ. జాయినింగ్ ఫీజు మరియు వార్షిక ఫీజు:

| కోటక్ మహీంద్రా బ్యాంక్ కార్డు రకం | జాయినింగ్ ఫీజు | వార్షిక ఫీజు |
|---|---|---|
| ట్రావెల్ ఏజెంట్ క్రెడిట్ కార్డు | లేదు | ₹ 999* |
| ప్రాథమిక కార్పొరేట్ క్రెడిట్ కార్డు | లేదు | లేదు |
| క్లాసిక్ కార్పొరేట్ క్రెడిట్ కార్డు | లేదు | ₹ 1000* |
| ప్రైవీ లీగ్ ప్లాటినమ్ కార్పొరేట్ క్రెడిట్ కార్డు | లేదు | లేదు |
| కార్పొరేట్ ప్లాటినమ్ క్రెడిట్ కార్డు | లేదు | ₹ 999* |
| కార్పొరేట్ వెల్త్ సిగ్నేచర్ క్రెడిట్ కార్డు | లేదు | లేదు |
| కొనుగోలు కార్డు | లేదు | లేదు |

## బి. ఫైనాన్స్ చార్జీలు:

| కోటక్ మహీంద్రా బ్యాంక్ కార్డు రకం | వడ్డీ చార్జీలు | | ఎటిఎం నగదు ఉపసంహరణ డ్రాఫ్ట్/ ఫండ్ ట్రాన్స్‌ఫర్‌కి కాల్ చేయండి ప్రతి **10,000** లేదా కొంత భాగానికి నగదు అడ్వాన్స్ | |
|---|---|---|---|---|
| | నెలవారీ రేటు | వార్షిక రేటు (ఎపిఆర్) | ఉపసంహరణ ఫీజు | వార్షిక రేటు (ఎపిఆర్) |
| ట్రావెల్ ఏజెంట్ క్రెడిట్ కార్డు | 1.49% | 17.88% | వర్తించదు | వర్తించదు |
| ప్రాథమిక కార్పొరేట్ క్రెడిట్ కార్డు | 3.30% | 39.60% | వర్తించదు | వర్తించదు |
| క్లాసిక్ కార్పొరేట్ క్రెడిట్ కార్డు | 3.30% | 39.60% | వర్తించదు | వర్తించదు |
| ప్రైవీ లీగ్ ప్లాటినమ్ కార్పొరేట్ క్రెడిట్ కార్డు | 3.10% | 37.20% | వర్తించదు | వర్తించదు |
| కార్పొరేట్ వెల్త్ సిగ్నేచర్ క్రెడిట్ కార్డు | 3.10% | 37.20% | వర్తించదు | వర్తించదు |
| కార్పొరేట్ ప్లాటినమ్ క్రెడిట్ కార్డు | 3.30% | 39.60% | వర్తించదు | వర్తించదు |
| కొనుగోలు కార్డు | 3.30% | 39.60% | వర్తించదు | వర్తించదు |

## సి. ఇతర చార్జీలు:

| | | |
|---|---|---|
| ఆలస్య చెల్లింపు చార్జీలు (''ఎల్‌పిసి'') | గత స్టేట్‌మెంట్ ప్రకారం బకాయి | ఎల్‌పిసి చార్జీలు |
| | ₹ 100 - 500 | ₹ 100 |
| | ₹ 500.01 - 5000 | ₹ 500 |
| | ₹ 5000.01 - 10000 | ₹ 500 |
| | ₹ 10000+ | ₹ 700 |
| బకాయివున్న కనీస మొత్తం (''ఎంఎడి'') | 20% | |
| ఓవర్ లిమిట్ చార్జీలు | లేదు | |
| రిటర్న్‌డ్ చెక్కు | ₹ 500* (వర్తించే రేటు ప్రకారం) | |
| విదేశీ లావాదేవీ మార్క్ అప్ | 3.50%* | |
| రైల్వే బుకింగ్ సర్‌చార్జ్ (వర్తించే రేటు ప్రకారం)** | వర్తిస్తుంది– ట్రావెల్ ఏజెంట్, కార్పొరేట్ బేసిక్ మరియు కార్పొరేట్ క్లాసిక్ | |
| | మాఫీచేయబడతాయి– ప్రైవీ లీగ్ ప్లాటినమ్/కోటక్ వెల్త్ సిగ్నేచర్ కార్డు/ కార్పొరేట్ ప్లాటినమ్/కొనుగోలు కార్డు | |
| ఇంధన సర్‌చార్జ్ లావాదేవీ సొమ్ముపై (కనీసం ₹10కి లోబడి)*** (వర్తించే రేటు ప్రకారం) | వర్తిస్తుంది– బేసిక్ కార్పొరేట్ | |
| | మాఫీచేయబడతాయి– ట్రావెల్ ఏజెంట్, కార్పొరేట్ క్లాసిక్, ప్రైవీ లీగ్ ప్లాటినమ్/ కోటక్ వెల్త్ సిగ్నేచర్ కార్పొరేట్ కార్డు/ కార్పొరేట్ ప్లాటినమ్/కొనుగోలు కార్డు | |

| | |
|---|---|
| బ్రాంచి ఫీజులో నగదు చెల్లింపు | ₹ 100* |
| యాడ్–ఆన్ కార్డు ఫీజు | లేదు |
| వీసా నిర్ణయించిన విధంగా యుటిలిటి బిల్లులు మరియు బీమా చెల్లింపులపై లావాదేవీ ఫీజు^ | నీటి/కరెంటు/పైప్డ్ గ్యాస్ బిల్లులు - 1.1% |
| | బీమా 1.1% |
| | పోస్టాఫీస్/విద్య/సూపర్‌మార్కెట్ - 0.7% |
| వెబ్ చెల్లింపు సర్వీసు ఫీజు | మాఫీచేయబడింది (10 జనవరి 2014 నుంచి అమలులోకి వచ్చింది) |
| కార్డు రీప్లేస్‌మెంట్ ఫీజు (పోయిన మరియు దెబ్బతిన్న కార్డులు) | మాఫీచేయబడింది |
| దరఖాస్తుదారునికి క్రెడిట్ సమాచార రిపోర్టు (సిబిల్) కాపీ సమర్పించినందుకు చార్జీలు | ప్రతి సందర్భానికి ₹ 50* |
| బిల్లు చెల్లింపు (యుటిలిటి చెల్లింపులు) | యుటిలిటి చెల్లింపుల్లో 0.8% |

మీ క్రెడిట్ కార్డుపై విధించే వడ్డీ, ఫీజు మరియు ఇతర చార్జీలన్నిటిపై వర్తించినట్లుగా ప్రభుత్వ పన్నులు (సర్వీసు ట్యాక్స్, జిఎస్‌టి, ఎప్పటికప్పుడు వర్తించే ఏవైనా/అన్ని పన్నులు విధించబడతాయి. **స్థాయీ సూచన (ఆటో డెబిట్, ఎన్‌ఎసిహెచ్ మరియు ఇసిఎస్) **కేలండర్ సంవత్సరంలో గరిష్టంగా రూ. 500 రైల్వే సర్‌చార్జీ మాఫీ. ***₹500- ₹3,000 విలువల మధ్య ఉన్న లావాదేవీలకు మాత్రమే ఇంధన సర్‌చార్జ్ మాఫీ చేయబడుతుంది. కేలండర్ సంవత్సరంలో గరిష్టంగా ₹ 3,500 ఇంధన సర్‌చార్జీ మాఫీ.

^యుటిలిటి బిల్ చెల్లింపులపై లావాదేవీ ఫీజు లెక్కింపులపై ఉదాహరణ

స్టేట్‌మెంట్ తేదీ– 1 డిసెంబరు

చెల్లింపు గడువు తేదీ– 19 డిసెంబరు

₹2000 కరెంటు బిల్లు చెల్లింపుకు నవంబరు 16వ తేదీన లావాదేవీ చేయబడింది. నవంబరు 20న బీమాకు ₹3000 మరియు కిరాణా దుకాణానికి ₹ 5,000 మరియు నవంబరు 25న టెలిఫోన్ బిల్లుకు 10,000 లావాదేవీ చేయబడింది.

**విధించబడే లావాదేవీ చార్జీ:**

| లావాదేవీ తేదీ | పోస్టింగ్ తేదీ | విశదీకరణ | ఎన్ని రోజులు అట్టిపెట్టబడింది | విధించబడే లావాదేవీ ఫీజు |
|---|---|---|---|---|
| 16 నవంబరు | 16th నవంబరు | యుటిలిటి బిల్లు చెల్లింపుపై లావాదేవీ ఫీజు | 33 రోజులు (16 నవంబరు-19 డిసెంబరు) | (33*0.04%*2000) = ₹ 26.40 |
| 20 నవంబరు | 20th నవంబరు | యుటిలిటి బిల్లు చెల్లింపుపై లావాదేవీ ఫీజు | 29 రోజులు (20 నవంబరు-19 డిసెంబరు) | (29*0.036%*3000) = ₹ 31.32 |
| టిఎడి = 2000 + 24.20 + 3000 + 31.32 + 5000 + 10000 = 20057.72 | | | | |

*లావాదేవీ జరిగిన అదే రోజున లావాదేవీలన్నీ పరిష్కరించబడ్డాయని భావించడమైనది

**వడ్డీ లేని వ్యవధి:**

వడ్డీ లేని వ్యవధి బిల్లింగ్ సైకిల్ తేదీ ప్రారంభం నుంచి 48 రోజులకు మించకుండా ఉంటుంది. 5 మే, 2014న అమలులోకి వచ్చింది: మీ కార్డుపై చెల్లింపు గడువు తేదీ స్టేట్‌మెంట్ తేదీ తరువాత 18 మరియు 21 రోజుల మధ్య ఉండొచ్చు (మీ కచ్చితమైన చెల్లింపు గడువు తేదీకి దయచేసి మీ స్టేట్‌మెంట్ చూడండి). కాబట్టి ఉచిత క్రెడిట్‌వ్యవధి మీ చెల్లింపు గడువు తేదీని బట్టి 18-48 రోజుల నుంచి 21-51 రోజుల మధ్యలో ఉండొచ్చు.

**వడ్డీ లేని వ్యవధిని లెక్కకట్టేందుకు బొమ్మలతో కూడిన ఉదాహరణ:**

11 ఏప్రిల్ నుంచి 10 మే వరకు స్టేట్‌మెంట్ కోసం, చెల్లింపు గడువు తేదీ 28 మే. మీరు క్రితం నెల యొక్క బకాయిలను సంపూర్ణంగా చెల్లించారనుకుంటే, గ్రేస్ పీరియడ్:

ఏప్రిల్ 12వ తేదీన చేసిన కొనుగోలుకు, వడ్డీ లేని గ్రేస్ పీరియడ్ 12 ఏప్రిల్ నుంచి 28 మే వరకు ఉంటుంది, అంటే 48 రోజులు మరియు మే 2వ తేదీన చేసిన కొనుగోలుకు, వడ్డీ లేని గ్రేస్ పీరియడ్ 2 మే నుంచి 28 మే, అంటే 27 రోజులు.

అయితే, మీరు క్రితం నెల బ్యాలెన్స్‌ని గడువు తేదీ లోపు సంపూర్ణంగా చెల్లించకపోతే, మీకు వడ్డీ లేని వ్యవధి ఉండదు.

**ఫైనాన్స్ చార్జీలు (వడ్డీ చార్జీలు).** మీరు క్రితం బిల్లు మొత్తాన్ని గడువు తేదీ లోపు సంపూర్ణంగా చెల్లించకపోతే రోజువారీ ప్రాతిపదికన మీకు వడ్డీ విధించబడుతుంది; లావాదేవీ తేదీ నుంచి పరిష్కార తేదీ వరకు వడ్డీ విధించబడుతుంది. నగదు అడ్వాన్స్‌లపై వడ్డీని లావాదేవీ నుంచి పరిష్కారం చేసిన తేదీ వరకు ట్రావెల్ ఏజెంట్ క్రెడిట్ కార్డుకు నెలకు 1.49% (వార్షికంగా 18%) చొప్పున విధించడం జరుగుతుంది. సంపూర్ణ చెల్లింపు గడువు తేదీ తరువాత, కానీ తదుపరి స్టేట్‌మెంట్ తేదీ తరువాత చేసినా కూడా వడ్డీ విధించబడుతుంది. మీరు పాక్షిక చెల్లింపు చేస్తే, కానీ ప్రస్తుత స్టేట్‌మెంట్ అవుట్‌స్టాండింగ్‌ని చెల్లింపు గడువు తేదీన లేదా ఆ లోపు సంపూర్ణంగా చెల్లించివుంటే, ప్రస్తుత స్టేట్‌మెంట్ యొక్క మొత్తం అవుట్‌స్టాండింగ్‌పై సంపూర్ణంగా చెల్లించే తేదీ వరకు వడ్డీ విధించబడుతుంది. ఉదాహరణకు జూన్ 20వ తేదీ నాటి స్టేట్‌మెంట్‌లో మొత్తం బ్యాలెన్స్ ₹ 5000ఉంటే, చెల్లింపు గడువు తేదీ జులై 8వ తేదీ. ₹ 5000 మొత్తాన్ని జులై 1వ తేదీన చెల్లిం ₹ 5000పై 10 రోజులకు వడ్డీ జులై 20వ తేదీ స్టేట్‌మెంట్‌లో విధించబడుతుంది.

యుటిలిటి బిల్లులు, లేదా ఇన్సూరెన్స్ చెల్లింపులకు ఏదైనా లావాదేవీ ఉంటే, వర్తించే లావాదేవీ ఫీజు కూడా చేర్చబడుతుంది.

**వడ్డీ లెక్కింపును బొమ్మలతో ఉదాహరించుట.** మార్చి 15వ తేదీన చేసిన కొనుగోలుకు మీకు ₹ 10,000 అవుట్‌స్టాండింగ్ బ్యాలెన్స్ ఉందని అనుకుందాం. మార్చి 31వ తేదీన ఉత్పాదించిన స్టేట్‌మెంట్ ₹ 10,000 బ్యాలెన్స్ చూపిస్తోంది. మీరు ఏప్రిల్ 10వ తేదీన ₹ 4,000 చెల్లించారు. ఏప్రిల్ 20వ తేదీన మీరు ₹ 2,000కి కొనుగోలు చేశారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు మీరు మీ క్రెడిట్ కార్డుపై చెల్లింపు ఏదీ చేయలేదు. ఇలాంటప్పుడు వడ్డీ ఈ కింది విధంగా విధించబడుతుంది:

**రోజువారీ వడ్డీ రేటు= (1.49%)*12/365= 0.049%**

| |
|---|
| ₹ 10,000 బ్యాలెన్స్‌పై (15 మార్చి, 31 మార్చి) 17 రోజులకు= 10000*0.1085%* 17= ₹ 184.45 |
| ₹ 10,000 బ్యాలెన్స్‌పై (1 ఏప్రిల్, 9 ఏప్రిల్) 9 రోజులకు= 10000*0.1085%* 9= ₹ 97.65 |
| ₹ 6,000 బ్యాలెన్స్‌పై (10 ఏప్రిల్, 14 ఏప్రిల్) 5 రోజులకు= 6000*0.1085%* 5= ₹ 14.7 |
| ₹ 8,000 బ్యాలెన్స్‌పై (15 ఏప్రిల్, 30 ఏప్రిల్) 16 రోజులకు= 8000*0.1085%* 16= ₹ 138.88 |
| విధించబడిన మొత్తం చార్జీ: ₹ 453.5; మొత్తం అవుట్‌స్టాండింగ్= ₹ 8,453.5 |

పైన ఇవ్వబడిన ఉదాహరణలో, మొత్తం ₹ 8,453.5 బకాయి మొత్తంతో ఏప్రిల్ 30వ తేదీన స్టేట్‌మెంట్ రూపొందించబడింది. మీరు మే 15వ తేదీన ₹ 8,453.5 చెల్లించారు మరియు మే నెలలో కొనుగోలు ఏమీ చేయలేదు. మే 31వ తేదీన రూపొందించిన తదుపరి స్టేట్‌మెంట్‌లో 14 రోజులకు మీకు ₹ 128.5 వడ్డీ విధించబడింది. (₹ 8,453.5 బ్యాలెన్స్‌పై (1 మే– 14 మే)= 8453.5* 0.1085* 14= 128.4)

పైన ఇవ్వబడిన ఉదాహరణలో ప్రభుత్వ పన్నులు లేవు (సర్వీస్ ట్యాక్స్, జిఎస్‌టి, ఎప్పటికప్పుడు వర్తించే ఏవైనా/వర్తించే పన్నులు). పైన ఇవ్వబడిన ఉదాహరణ నెలకు 1.49% రివాల్వింగ్ వడ్డీ రేటుకు వర్తిస్తుంది.

**గమనిక:** మీరు ₹ 5,000 ఖర్చు పెడితే మరియు బకాయివున్న కనీస మొత్తాన్ని (''ఎంఎడి'') మీరు ప్రతి నెల కచ్చితంగా తిరిగిచెల్లిస్తే, అవుట్‌స్టాండింగ్ మొత్తంపై తదుపరి వడ్డీ చెల్లింపుతో 5 సంవత్సరాల్లో పునర్‌చెల్లింపు వ్యాపించవచ్చు. కాబట్టి మీ వద్ద ఎప్పుడు డబ్బు ఉన్నా, ఎంఎడికి మించి గణనీయంగా ఉన్న మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించవలసిందిగా సూచించడమైనది. చెల్లింపు గడువు తేదీన ఎంఎడిని చెల్లించకపోతే ఆలస్య చెల్లింపు చార్జీలు విధించబడతాయి.

**నగదు రిబేట్ ప్రోగ్రామ్:**

నగదు రిబేట్ ప్రోగ్రామ్ ట్రావెల్ ఏజెంట్ క్రెడిట్ కార్డు గల వ్యక్తులకు కోటక్ బ్యాంక్ యొక్క విశేషాధికారం మేరకు అందుబాటులో ఉంచబడుతుంది, మరియు కార్డు నుంచి కార్డుకు మారిపోవచ్చు. ప్రోగ్రామ్ మరియు/లేదా నగదు రిబేట్‌కి సంబంధించిన సమాచారాన్ని (నగదు రిబేటే పోస్టింగ్ విధానం మరియు పద్ధతితో నిమిత్తం లేకపోవడంతో సహా) కార్డుదారునికి కోటక్ బ్యాంక్ ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది.

**బేస్ క్యాష్ రిబేట్ ఆటోమేటిక్‌గా ప్రాప్తించుట:**

01 జనవరి 2019 నుంచి, ఇంతకుముందు తెలియజేసిన విధంగా ట్రావెల్ ఏజెంట్ కార్డులన్నీ బేస్ క్యాష్ రిబేట్ పొందడాన్ని కోల్పోతాయి.

**ట్రావెల్ ఏజెంట్ కార్డులపై నగదు రిబేట్ కోసం సాధారణ నియమ నిబంధనలు:**

అన్ని లింక్డ్ క్రెడిట్ కార్డు అకౌంట్‌లు మరియు కార్డు(లు) తప్పకుండా మంచి స్థానంలో ఉండాలి, అంటే అపరాధం లేని అకౌంట్‌లుగా మరియు కోటక్ బ్యాంక్ లేదా కార్డుహోల్డర్‌చే రద్దుచేయబడని లేదా ఆపేయబడకుండా ఉండాలి మరియు మోసం/పోవడం/దొంగిలించబడటం/ కేటాయించిన క్రెడిట్ పరిమితికి కార్డును ఉపయోగించిన కారణంగా నగదు రిబేట్ పోస్టింగ్ సమయంలో కార్డును ఉపయోగించకుండా  తాత్కాలికంగా ఆపేసి ఉండకూడదు. కార్డు అకౌంట్‌ని క్రమబద్ధం చేసిన మీదట, అర్హత కలిగిన నగదు రిబేట్‌ను కోటక్ బ్యాంక్ నిర్ణయం మేరకు నమోదు చేయవచ్చు.

- నగదు రిబేట్ ప్రోగ్రామ్ కింద అర్హత కలిగిన వ్యయాల కేటగిరి ఎంపిక కోటక్ బ్యాంక్ నిర్ణయం మేరకు ఉంటుంది మరియు నోటీసు ఇవ్వకుండానే మార్పుకు లోబడి ఉంటుంది.
- అమలులో ఉన్న నగదు రిబేట్ గ్రిడ్ ప్రకారం వర్తించే అర్హత ప్రామాణికతను కార్డుదారు నెరవేర్చకపోతే నగదు రిబేటుకు అభ్యర్థన రద్దయినట్లుగా భావించబడుతుంది.
- నగదు రిబేట్‌ని కోటక్ బ్యాంక్ మదింపు చేయడం అంతిమం, కచ్చితమైనది మరియు కార్డుహోల్డర్స్ దీనికి కట్టుబడాలి మరియు వివాదాస్పదం చేయకూడదు లేదా ప్రశ్నించకూడదు మరియు కోటక్ బ్యాంక్ నిర్ణయాన్ని కస్టమర్‌లందరూ శిరసావహించాలి.
- ముందుగా నోటీసు ఇవ్వకుండా ఈ నియమ నిబంధనల్లో వేటినైనా లేదా అన్నిటినీ చేర్చడానికి, మార్చడానికి లేదా సవరించడానికి లేదా ఏకంగా ఈ ప్రోగ్రామ్‌ని ఉపసంహరించుకునేందుకు కూడా కోటక్ బ్యాంక్‌కి ప్రత్యేక హక్కు ఉంది.
- ఈ ప్రోగ్రామ్‌కి సంబంధించి ఏదైనా వివాదం ఉంటే కోటక్ బ్యాంక్‌పై క్లెయిమ్ కిందకు రాదు.
- పరిష్కారం నిమిత్తం కస్టమర్ సంప్రదించినప్పటికీ ఇలాంటి వివాదాలు వేటినీ కోటక్ బ్యాంక్ స్వీకరించదు.
- ఈ రిబేట్ ప్రోగ్రామ్‌లో ఉన్న ఏదీ ఈ నియమ నిబంధనల కింద తనకు గల హక్కులు వేటినైనా (వడ్డీ చార్జీలు విధించడంతో సహా) కోటక్ బ్యాంక్ మాఫీ చేసినట్లుగా పరిగణించకూడదు.

**కస్టమర్ సంప్రదించవలసిన కేంద్రం**

మీరు మాతో జరిపే ఉత్తరప్రత్యుత్తరాలు అన్నిటిలోనూ, దయచేసి మీ 16-అంకెల కోటక్ క్రెడిట్ కార్డు నంబరు సూచించండి.

మీరు బ్యాంకును ఈ కింది మార్గాల్లో దేనిలోనైనా సంప్రదించవచ్చు

(ఎ) మా 24 గంటల కస్టమర్ సర్వీసు సెంటరు నంబరు **1860 277 2666**కి లేదా **www.kotak.com**లో జాబితాగా ఇవ్వబడిన సవివరమైన ఫోన్ నంబర్లకు కాల్ చేయడం ద్వారా. (బి) www.kotak.comకి లాగాన్ అవ్వడం ద్వారా లేదా మీ ఇంటర్నెట్ బ్యాంకింగ్ అకౌంట్ ద్వారా (సి) కొరియర్ ద్వారా– సర్వీస్ మేనేజర్, (డి) రెగ్యులర్ పోస్ట్: కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, కోటక్ క్రెడిట్ కార్డులు పి.ఒ. బాక్స్ నం. 27702, మలాడ్ (ఈస్ట్),

ముంబయి–400097, ఇండియా.

**బిల్లింగ్ వివాదాల పరిష్కారం**

స్టేట్‌మెంట్‌లో సూచించిన చార్జీలను కార్డుహోల్డర్ అంగీకరించకపోతే, స్టేట్‌మెంట్ అందిన తేదీ నుంచి 60 (అరవై) రోజుల లోపు కోటక్ మహీంద్రా బ్యాంక్ యొక్క కరెస్పాండెన్స్ చిరునామాకు ఈ విషయం తెలియజేయాలి, ఈ విషయంలో విఫలమైతే, స్టేట్‌మెంట్‌లో సూచించిన చార్జీలన్నీ ఆర్డరులో ఉన్నట్లుగా మరియు మీకు ఆమోదయోగ్యమైనట్లుగా పరిగణించబడుతుంది. అంతర్జాతీయ లావాదేవీకు సంబంధించి మీకు వివాదం ఉంటే, మీరు మాకు మీ పాస్‌పోర్టు కాపీ తప్పకుండా ఇవ్వాలి. కార్డుహోల్డర్ కనుక క్రెడిట్ కార్డు కింద ఎక్కువ మొత్తం చెల్లిస్తే, క్రెడిట్ కార్డు అకౌంట్‌లో మాత్రమే రిఫండ్ ఇవ్వబడుతుంది. ఒకవేళ క్రెడిట్ కార్డు రద్దయివుంటే, ఎక్కువగా ఉన్న అవుట్‌స్టాండింగ్ కస్టమర్ యొక్క సేవింగ్ అకౌంట్‌కి మాత్రమే బదిలీ చేయబడుతుంది.

**ఫిర్యాదుల పరిష్కారం/ఫిర్యాదులు/ఎస్కలేషన్**

మీరు మా సేవలతో సంతృప్తిచెందకపోతే, మీరు మీ ఫిర్యాదును నమోదు చేయవచ్చు (1) ''ఫిర్యాదుల ఫారాన్ని'' www.kotak.com లో నింపడం ద్వారా (2) మా కస్టమర్ కాంటాక్టర్ సెంటర్‌కు కాల్ చేయడం ద్వారా (3) సర్వీస్ మేనేజర్–సర్వీస్ ఆపరేషన్స్‌కి రాయడం ద్వారా (4) మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు మీరు ఈ చిరునామాకు రాయవచ్చు: నోడల్ ఆఫీసర్ క్రెడిట్ కార్డ్స్ డివిజన్‌కి nodalofficercards@kotak.com కి. బ్యాంకుకు అందిన తేదీ నుంచి 30 రోజుల లోపు మీ ఫిర్యాదు పరిష్కరించబడకపోతే సదరు ఫిర్యాదును బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్‌కి పంపవచ్చు.
మీ లొకేషన్‌కి బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్ వివరాలు బ్రాంచిలో ప్రదర్శించబడ్డాయి.

**డిఫాల్ట్**

ఒకవేళ కార్డుహోల్డర్ బకాయివున్న కనీస మొత్తం చెల్లించకపోతే, వాళ్ళ బకాయిలను చెల్లించేందుకు కార్డుహోల్డర్(ల)కు తదుపరి స్టేట్‌మెంట్‌లో గుర్తుచేయడం జరుగుతుంది. 6 నెలల కంటే ఎక్కువ కాలానికి బ్యాలెన్స్ అవుట్‌స్టాండింగ్ వల్ల కార్డుహోల్డర్‌ని 'ఉద్దేశపూర్వక డిఫాల్టర్'గా రిపోర్టు చేయడం జరుగుతుంది. ఒకవేళ డిఫాల్ట్ అయితే, అనుసరణలను పోస్ట్, ఫ్యాక్స్ మరియు టెలిఫోన్, ఎలక్ట్రానిక్ మెయిల్, ఎస్ఎంఎస్ మెసేజింగ్‌తో చేయవచ్చు మరియు/లేదా అనుసరణను గుర్తుచేసేందుకు మరియు బకాయిలను వసూలు చేసేందుకు మూడవ పక్షాలను నియమించవచ్చు. బ్యాంకు మరియు ఇలా నియమించబడిన ఏదైనా మూడవ పక్షం, క్రెడిట్ కార్డు ఆపరేషన్‌ల కోసం మరియు ఎప్పటికప్పుడు సవరించినట్లుగా బకాయిల సేకరణ మరియు సెక్యూరిటి పాలసీని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు బ్యాంక్ యొక్క ఫెయిర్ ప్రాక్టీస్ కోడ్‌కి కట్టుబడాలి. ఏదైనా డిఫాల్ట్ సమస్యను రిపోర్టు చేసేందుకు బ్యాంకుకు హక్కు ఉంటుంది ఒకవేళ:

- ప్రశ్నగా మారిన డిఫాల్టర్ బ్యాంకు వద్ద తనకు గల అవుట్‌స్టాండింగ్ బకాయిలన్నిటినీ లిక్విడేట్ చేస్తే లేదా బ్యాంకుకు గల బకాయిలను చెల్లించివుంటే
- పైన తెలియజేసిన పరిస్థితుల్లో క్రెడిట్ బ్యూరోకు ఇచ్చే తదుపరి నెలవారీ రిపోర్టులో 'కరెంట్' అని కార్డుహోల్డర్స్ రికార్డు అప్‌డేట్ చేయబడుతుంది.
- ఒకవేళ కార్డుహోల్డర్ మరణిస్తే లేదా శాశ్వత వైకల్యం కలిగితే, కార్డుహోల్డర్ యొక్క వారసులు/ఎగ్జిక్యూటర్‌లు/అడ్మినిస్ట్రేటర్‌ల నుంచి, వర్తించే ఏదైనా బీమా రక్షణ నుంచి కార్డు అవుట్‌స్టాండింగ్‌ని రికవరి చేయడంతో సహా, ఏవైనా కార్డు అకౌంట్ (ల) అవుట్‌స్టాండింగ్‌ని రికవర్ చేసేందుకు తనకు చట్టం మరియు ఈక్విటి కింద లభించే కోర్సులన్నిటినీ అనుకరించేందుకు బ్యాంకుకు హక్కు ఉంది.

**కార్డుయాజమాన్యాన్ని రద్దుచేయుట/పునరుద్ధరించుట**

రాతపూర్వక అభ్యర్థన ద్వారా లేదా బ్యాంక్ యొక్క కస్టమర్ కాంటాక్ట్ సెంటర్‌కి కాల్ చేయడం ద్వారా మరియు కార్డును ముక్కలు చేయడం ద్వారా తన క్రెడిట్ కార్డు సదుపాయాన్ని రద్దుచేసుకోవడాన్ని కార్డుహోల్డర్ ఎంచుకోవచ్చు. మీరు చెల్లించవలసివున్న మొత్తాలన్నీ వెంటనే బకాయిగా మారతాయి. క్రెడిట్ కార్డును 150 రోజుల కంటే ఎక్కువ కాలం ఉపయోగించకపోతే, సెక్యూరిటి కారణాలతో కార్డును తాత్కాలికంగా నిలువరించవచ్చు. మీరు చెల్లింపులు చేయడంలో జాప్యం జరగడం, అరువు పరిమితిని మించడం లేదా చెక్కులు తిరిగిరావడంతో సహా, వ్యాపార లేదా భద్రత కారణాలతో అవసరమని నమ్మితే, ముందుగా నోటీసు ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా కార్డును ఉపయోగించడాన్ని కూడా కోటక్ మహీంద్రా బ్యాంక్ రద్దుచేయవచ్చు.

**కార్డు పోగొట్టుకొనుట/దొంగిలించబడుట**

కస్టమర్ కాంటాక్టు సెంటర్‌కి వెంటనే కార్డుహోల్డర్ కాల్ చేసి, కార్డు పోయిన విషయం బ్యాంకుకు తెలియజేయాలి. దుర్వినియోగాన్ని నిరోధించేందుకు వీలుగా కార్డుహోల్డర్ అభ్యర్థన మేరకు కార్డును డీయాక్టివేట్ చేయడానికి బ్యాంక్ ప్రయత్నిస్తుంది. కార్డుహోల్డర్ స్థానిక పోలీసుల వద్ద ప్రాథమిక సమాచార రిపోర్టు (''ఎఫ్ఐఆర్'') తప్పకుండా దాఖలు చేయాలి. అయితే ఎవరైనా కార్డు లేదా పిన్‌ని ఉపయోగించి కార్డుహోల్డర్ సమ్మతి లేకుండా దుర్వినియోగం చేయడం వల్ల లేదా కార్డుహోల్డర్ మోసపూరితంగా వ్యవహరిస్తే లేదా తగిన జాగ్రత్త తీసుకోకుండా చర్య తీసుకోవడం వల్ల కలిగిన నష్టాలన్నిటికీ కార్డుహోల్డర్ బాధ్యులవుతారు.కార్డుపోయిన విషయం కార్డుహోల్డర్ కోటక్ మహీంద్రా బ్యాంకుకు తెలియజేసిన తరువాత కార్డు దుర్వినియోగం చేయబడితే దానికి అతను బాధ్యతవహించవలసిన పని లేదు, కార్డుహోల్డర్ నిర్లక్ష్యం వహించినట్లుగా వెల్లడైతే తప్ప.

**వెల్లడించుట**

ఇప్పుడున్న వ్యాపార పద్ధతుల ప్రకారం, కస్టమర్‌కి ముందుగా నోటీసు ఏదీ ఇవ్వకుండానే క్రెడిట్ కార్డు(ల)కు సంబంధించిన సమాచారం దేనినైనా ఎప్పటికప్పుడు ఏదైనా క్రెడిట్ బ్యూరోకు (ప్రస్తుతం లేదా భవిష్యత్తులో) వెల్లడించేందుకు బ్యాంకుకు అధీకృతం ఇవ్వబడింది. ఆర్థిక వ్యవస్థ పనిచేయడాన్ని మరియు స్థిరత్వాన్ని పెంపొందించేందుకు క్రెడిట్ సమాచార బ్యూరో ఇండియా లిమిటెడ్ (సిబిల్) మరియు ఇతర క్రెడిట్ బ్యూరోలను భారత ప్రభుత్వం మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నెలకొల్పాయి. బకాయివున్న కార్డు అకౌంట్‌ల నుంచి డబ్బు అందిన మీదట డేటా రిఫ్రెష్/అప్‌డేషన్ సిబిల్/ ఇతర క్రెడిట్ బ్యూరోలకు, బ్యాంకుకు డబ్బు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు తెలియజేయబడుతుంది., ఒకవేళ గ్రీవెన్స్–సంబంధ మారకం లేదా చెల్లింపుల రికవరి సంబంధ సంభాషణలు లేదా బ్యాంక్ సముచితమని భావించిన ఏదైనా ఇతర సంభాషణ కార్డుహోల్డర్‌కి మరియు బ్యాంక్ ప్రతినిధికి మధ్యలో జరిగితే, నిర్దిష్ట సంభాషణల రికార్డును కూడా బ్యాంక్ తన విశేషాధికారం మేరకు కార్డుహోల్డర్‌కు తెలియజేస్తుంది.

CORP/30/03/2020